ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 25.02.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగంలో నూతన విధానాన్ని తీసుకువస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. **SLBC** సొరంగంలోని ఒక విభాగం కుప్పకూలడం "దేశంలో ఇప్పటివరకు జరిగిన తీవ్రమైన ప్రమాదమని – నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.
3. SLBC సొరంగం ప్రమాదంపై విచారణ జరిపేందుకు జ్యుడిషియల్ కమిషన్‌ను నియమించాలని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
4. ఫోన్ ట్యాపింగ్ కేసులో - కాంగ్రెస్ ప్రభుత్వం – బీఆర్ఎస్ కు క్లీన్ చిట్ ఇచ్చిందని - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు.

----------------------

**BIOASIA**

ఆసియా ప్రీమియర్ లైఫ్ సైన్సెస్ అండ్ హెల్త్ టెక్ రెండు రోజుల సదస్సు 22వ ఎడిషన్ బయో ఏషియా 2025 ఈరోజు ప్రారంభమైంది. పరిశ్రమలు, ఐటీ శాఖ

మంత్రి డి. శ్రీధర్ బాబు, ఆస్ట్రేలియాలోని - క్వీన్స్ లాండ్ గవర్నర్  - డాక్టర్ జెనెట్ యాంగ్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సదస్సును ప్రారంభించారు.  కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, నీతి ఆయోగ్ మాజీ సీఈఓ జీ20 షెర్పా అమితాబ్ కాంత్ తదితరులు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొంటారు'మార్పు సాధిద్దాం.. ఆరోగ్య సంరక్షణలో హద్దులు చెరిపేద్దాం' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ బయో ఏషియా సదస్సులో వివిధ అంశాలపై బృంద చర్చలు జరుపుతారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, అభివృద్ధి, పెట్టుబడులను ప్రోత్సహించడానికి ప్రాధాన్యతనిస్తూ లైఫ్ సైన్సెస్ రంగం అభివృద్ధి కోసం హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా రూపొందించడానికి - రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

**-------------బైట్ రేవంత్ రెడ్డి---------**

**MSL**

---------------------

**UTTHAM SLBC**

నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ కాలవ గట్టు సొరంగం వద్ద పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉందని, సొరంగంలో చిక్కుకుపోయినవారిని చేరుకొనేందుకు నాలుగు రోజులుగా ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సైన్యం, నౌకాదళం, విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారని మంత్రి

తెలిపారు. ఎస్ఎల్బీసీలో జరిగిన ప్రమాదం దేశంలోనే అత్యంత తీవ్రమైనదని, సంక్లిష్టమైందని అన్నారు.

**-----------బైట్ ఉత్తమ్ కుమార్ రెడ్డి----------**

జిల్లాలోని దోమలపెంట గ్రామం వద్ద ఎస్ఎల్బీసీ సొరంగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై మంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నిస్తోందని అన్నారు. గతంలో దేశంలో జరిగిన సొరంగ ప్రమాద ఘటన సహాయక చర్యల్లో పాల్గొన్న బృందాలన్నింటినీ తాము తీసుకువచ్చామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. ఇదిలా ఉండగా సొరంగంలో చిక్కుకున్న కార్మికుల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం రాలేదని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వైభవ్ గైక్వాడ్ తెలిపారు.

**పీటీసీ, నాగర్ కర్నూల్**

------------------------

**BRS**

SLBC సొరంగం ప్రమాదంపై విచారణకు జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో జరిగిన పార్టీ

సమావేశంలో మాట్లాడుతూ తారక రామారావు.. సహాయ చర్యలను ముమ్మరం చేస్తూనే, ప్రమాదానికి కారణమైన వారిపై విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల్లో వరుస ఘటనలు జరుగుతున్నాయని , సుంకిశాల, పెద్దవాగు ఘటనలను గురించి ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**MSL**

--------------------

**GKR**

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఎరువులు సరఫరా చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎరువుల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతతో మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడిందని మంత్రి ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ కిషన్ రెడ్డి.. రాష్ట్రం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కోరగా, ఈ ఏడాది రబీ సీజన్‌కు కేంద్రం 10.02 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందన్నారు. తాను కేంద్ర మంత్రిని కోరిన మేరకు ఈ నెల 22న 40 వేల టన్నులు, ఈ నెల 23, 24 తేదీల్లో మరో 48 వేల టన్నుల యూరియా పంపినట్లు తెలిపారు. తెలంగాణకు గత ఏడాది కంటే 27 శాతం అధికంగా ఎరువులను కేంద్రం సరఫరా చేసిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు

**MSL**

---------------------

**సంగారెడ్డి జిల్లా**

ఎస్సీ కులాల్లో అసమానతల వల్లే ఆందోళనలు ఉన్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జరిగిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఈరోజు నివాళులు అర్పిస్తున్నామని, జాతి ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల కుటుంబాలకు, మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. మాదిగల పట్ల రేవంత్ రెడ్డికి నిబద్ధత, పేదల హక్కుల పై చిత్తశుద్ధి ఉందన్నారు.

**SANGAREDDY/ PTC**

------------------------

**SCR**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ 2.0 ద్వారా రాష్ట్రంలో 39 రైల్వే స్టేషన్ల సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. ఈ రోజు వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూరు రైల్వే స్టేషన్లను భద్రతా తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైల్వే స్టేషన్లను ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకం కింద

రాష్ట్రంలో 39 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా తాండూర్ రైల్వే స్టేషన్‌ను 24.4 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.

**బైట్.. అరుణ్ కుమార్ జైస్**

మరో ఆరు నెలలో ఈ పనులు పూర్తి అవుతాయని అన్నారు.

**STRINGER/VKB**

------------------------------

**BANDI**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం - బీఆర్ఎస్ కు క్లీన్ చిట్ ఇచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి బదిలీ చేయాలని కోరుతూ బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌పై కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా వాదిస్తోందని విమర్శించారు.

**PTC/KMN**

------------------

**KISHAN REDDY**

కాగా ఫోన్ ట్యాపింగ్ కేసును ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నప్పటికీ తమ పార్టీ మాత్రం ఈ కేసును వదిలిపెట్టదని - కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ కేసులో నిందితులను కేంద్రం కాపాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను కిషన్ రెడ్డి తప్పుబట్టారు. ఈ

వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ బీజేపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిందని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కోరుతున్నట్లు చెప్పారు.

**PN**

-----------------------

**కామారెడ్డి**

ఎల్లుండి జరగబోయే శాసన మండలి ఎన్నికల నిర్వహణ కోసం 48 మంది ప్రిసైడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 116 మంది OPOలను నియమించామని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. ఈ మేరకు కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు.

**PTC - కామారెడ్డి**

-----------------------



**BIOASIA:** The two-day 22nd edition of Asia's premier life sciences and health tech conclave, BioAsia 2025, in Hitech City in Hyderabad today. The conclave was inaugurated by Chief Minister A. Revanth Reddy in the presence of Industries

and IT Minister D. Sridhar Babu and Queensland Governor (Australias) Dr Jeannette Young. The event will also see participation by Union Industries Minister Piyush Goyal and former NITI Aayog CEO and G20 Sherpa Amitabh Kant, among others, over the next two days. Being conducted on the theme' 'Catalysts of Change: Expanding Global Healthcare Frontiers,' this year's edition of BioAsia will feature panel discussions on various topics. Chief Minister Revanth Reddy said the State government will come up with a one of its kind Life Sciences policy. He reiterated the State government's commitment to develop Hyderabad into one of the world's best and largest ecosystems to support the growth of Life Sciences sector with an emphasis on promoting innovation, research and development and investments. Chief Minister was speaking after inaugurating at BioAsia conclave. He said the proposed Life Sciences policy will chart a bold new growth trajectory for the sector. With this, the State seeks to enter new domains such as cell and gene therapy, genomics, biologics and precision medicine, peptides, digital innovation, advanced R&D and complex manufacturing. He said to enhance connectivity, the landlocked Telangana will get a dry port with a dedicated rail, road linking it to a seaport in neighbouring Andhra Pradesh. MSL 20

**GKR:** Union Coal & Mines Minister Kishan Reddy today said the Centre has supplied fertilizers as per the request of the State government. He alleged that the Sate government is inefficient in distributing the fertilizers due to which artificial scarce has been created in the market. Addressing the media in Hyderabad, the Minister said the State has asked for 9.8 lakh metric tonnes of fertilizers and the Centre had supplied 10.02 lakh MTs for the Rabi season this year. He further said 40 thousand tonnes have been sent on 22nd of this month on his request with Union Minister and another 48 thousand tonnes of urea have been sent on 23rd and

24th of this month. He clarified the Centre has supplied over 27 per cent more fertilizers than that of the previous year to Telangana. --------MSL 10

-



**KISHAN REDDY:** Union minister G Kishan Reddy has stated his Party will not let the phone tapping case go, even if Chief minister Revanth Reddy decides to drop it. Reddy criticized Chief minister Revanth Reddy’s allegations that BJP government that Centre is protecting the accused in the case. He emphasized that the BJP has filed a public interest litigation in the High Court seeking a comprehensive investigation into the matter and wants the case to be handed over to the Central Bureau of Investigation (CBI). During a press conference at the BJP state office, he reiterated the party’s opposition to religious reservations. Reddy criticized that Revanth Reddy is making accusations against the BJP because he anticipate losing the upcoming MLC elections. PN 10

**BRS:** BRS Working president K Taraka Ramarao today demanded the State government to set up a judicial commission to probe the SLBC tunnel accident. Addressing a party meeting at Telangana bhavan in Hyderabad, Taraka Rama Rao demanded the government to order for the probe against those who are responsible for the accident while intensifying the rescue operation. Stating that a series of incidents are occurring in projects off late and referred Sunkishala and Peddavagu incidents. He demanded that a probe by high court judge on such incidents and take action against those reasonable. ---MSL 8

**BANDI:** Union minister of State for Home Affairs Bandi Sanjay Kumar today alleged that Telangana government gave Bharat Rashtra Samithi a clean chit in phone tapping case. Addressing media in Karimnagar, Union Minister said Congress party is arguing against the petition filed by Bharatiya Janata Party

seeking transfer of phone tapping case to Central Bureau of Investigation. He said Congress wants to protect the BRS party and questioned the State government as to why it has not issued a notice for a probe into phone tapping case?" . PTC/KMN 7



**UTTAM-SLBC:** The situation at Srisailam Left Bank Canal Tunnel is still serious with no access gained to reach out to the stranded persons even on the fourth day of rescue operation today. All out efforts are underway with rescue teams from the Army, Navy, Disaster Management and Local authorities making concerted efforts. Irrigation Minister Uttam Kumar Reddy said the collapse of a section of the SLBC tunnel is the "most serious, complicated and complex tunnel collapse accidents ever in India. Speaking to reporters at the SLBC tunnel inlet site in Domalapenta village in Nagarkurnool district after a high level review of the conditions in the tunnel, Uttam said "the government is committed to make every effort to rescue the eight workers trapped inside the tunnel. He said during the last three days, the State Government has called everyone who has ever taken part in any tunnel rescue in the country. He slammed critics of the ongoing attempts to rescue the trapped workers the last four days ago. Meanwhile, District Police Superintendent Vaibhav Gaikwad told media that presently no communication has been established with the eight workers who remain trapped in debris. PTC/NK15



## HEADLINES

1. Chief Minister Revanth Reddy says State government will come up with a one of its kind Life Sciences policy.

2. Irrigation Minister Uttam Kumar Reddy says collapse of a section of the SLBC tunnel is the “most serious, complicated and complex tunnel collapse accidents ever in India.
3. BRS Working president Taraka Ramarao demands judicial commission to probe the SLBC tunnel accident.
4. Union minister of State for Home Affairs Bandi Sanjay Kumar allege Congress government gave Bharat Rashtra Samithi a clean chit in phone tapping case.

-

**ORDER**

**BIOASIA – UTTAM SLBC – BRS – GKR - SETH PEACEKEEPING -**

**BREAK**

SCR- SC MLA- BANDI – KISHAN REDDY – GHMC – CHARGE – OTHER ITEMS IF ANY....